ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 01ST AUGUST 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 136 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 01 ఆగస్టు 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :136 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

**తీవ్రంగా ఖండించిన భారత్**

న్యూఢిల్లీ,జూలై31 పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం

➤ 2వ పేజిలో..

# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి

- టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత
- డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జూలై31 టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.
విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని

➤ మిగతా 2వ పేజిలో..



## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

➤ 2వ పేజిలో..

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

- ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జూలై31:కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని

➤ మిగతా 2వ పేజిలో..

## కాశ్మీర్ సిఎం ఒమర్, పాయల్ దంపతులకు విడాకులు

**పరస్పర అవగాహనతో విడాకులకు సుప్రీం అంగీకారం**

న్యూఢిల్లీ,జూలై31 జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా దాంపత్య బంధానికి అధికారికంగా ముగింపు పలికింది. దాదాపు 17 ఏళ్లుగా విడిగా జీవిస్తున్న ఈ దంపతులు పరస్పర అంగీకారంతో విడాకులు

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

- మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు
- ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి

హైదరాబాద్,జూలై31 కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని

➤ మిగతా 2వ పేజిలో..

## సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

న్యూఢిల్లీ,జూలై31: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్ పర్యటనకు రాబోతున్నారు. సెప్టెంబర్‌లో భారత్‌లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌కు భారత్ ఆహ్వానం పంపింది. అయితే భారత్ పర్యటనకు జిన్‌పింగ్ సిద్ధంగా ఉన్నట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. గల్వాన్ ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రిక్స్ కూటమికి ఈ ఏడాది భారత్ అధ్యక్ష

➤ మిగతా 2వ పేజిలో..



## పెద్ది అంతిమయాత్రకు భారీగా జనం రాక

- అంతిమయాత్రలో కన్నీరు పెట్టుకున్న హరీష్
- సత్యవతి రాథోడ్ తదితరుల రాక

వరంగల్,జూలై31 మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన ఆప్త మిత్రుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, సుదర్శన్ రెడ్డికి తుది వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు నర్సంపేటకు తరలివచ్చారు. అభిమాన నాయకుడిని చివరిసారిగా చూసేందుకు జనం పోటెత్తడంతో పట్టణమంతా జనసంద్రంగా మారింది. పెద్ది అంతిమయాత్ర సందర్భంగా ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించగా, ఎటు చూసినా పెద్ది అభిమానులే కనిపించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహం వరంగల్ జిల్లాలోని నర్సంపేటకు

➤ మిగతా 2వ పేజిలో..

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు
- ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటిసులు
- పురోగతి లేని కంపెనీలను తొలగించడానికైనా ప్రభుత్వం సిద్ధం.
- ప్రతి రైతుకు సకాలంలో మొక్కల పంపిణీ
- క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందాలి
- కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి



హైదరాబాద్,జూలై31 తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలలో మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడంపై అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు

➤ మిగతా 2వ పేజిలో..

# పెద్ది అంతిమయాత్రకు భారీగా జనం రాక



ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకు చెప్పులు వేసుకోనని దీక్ష పట్టిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్న మీద నిలబడింది. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమ యాత్రలో సత్యవతి రాథోడ్ పాల్గొని కిలోమీటర్ల దూరం చెప్పులు లేకుండానే నడిచింది. కేసీఆర్ మరోసారి సీఎం అయ్యేంత వరకు చెప్పులు వేసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. మరో వైపు అంత్యక్రియల్లో పాల్గొనడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లికి చేరుకున్నారు.

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి

ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యాసెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ

డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

రిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది. పాక్ సైన్యం తమ అరాచకాలను దాచడానికి స్థానిక ఆసుపత్రులు, వీధుల నుంచి అమాయక పౌరుల మృతదేహాలను బలవంతంగా ఎత్తుకెళ్లి మాయం చేస్తోందని జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నేతలు ఆరోపిస్తున్నారు.

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూలై31 ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఎ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్,జూలై31 హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు.దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్యూర్,ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బు÷-లలెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ టాప్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 'థింక్ గ్లోబల్ ..ఇన్వెస్ట్ లోకల్ అంటూ పెట్టుబడిదారులకు సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే వ్యాపారమని... ఇప్పుడు రైజింగ్ తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడు సార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోద్రెజ్ కంపెనీకి రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే విశ్వతేజ్ కంపెనీకి ఐదు సార్లు, కేన్ బయో కంపెనీకి ఆరు సార్లు, పతంజలి కంపెనీకి ఆరు సార్లు, మాట్రిక్స్ కంపెనీకి ఐదు సార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పతంజలి, లోహియా, కేన్ బయో, మాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ, కంపెనీలు ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో వెనుకబడిన ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని, అలాగే మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచనకు ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ల్గ÷తు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మొక్కల లభ్యత పేరుతో ఒక్క రైతు కూడా వేచి చూడాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. కంపెనీల ఫీల్డ్ సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని కంపెనీల ప్రతినిధులకు సూచించారు. యూనిట్ల ఏర్పాటులో జాప్యం కూడా ప్రభుత్వం సహించదని, ఇప్పటికే కావాల్సింత సమయం కంపెనీలకు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యూనిట్లు త్వరగా అందుబాటులోకి వస్తే రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు పంటకు సకాలంలో ప్రాసెసింగ్ సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, రైతులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.

## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు ÷-లకెయిములు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని ,అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది.

# కాశ్మీర్ సిఎం ఒమర్, పాయల్ దంపతులకు విడాకులు

తీసుకోవాలని నిర్ణయించుకోగా, వారి అభ్యర్థనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. అలాగే ఒకరిపై ఒకరు దాఖలు చేసుకున్న అన్ని న్యాయపరమైన కేసులను ఉపసంహరించుకోవడానికి కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ కేసును జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ అలోక్ అరధే ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా ఇరు పక్షాల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఒమర్ అబ్దుల్లా ? పాయల్ తమ మధ్య ఉన్న అన్ని విభేదాలను పరిష్కరించు కున్నారని కోర్టుకు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద పరస్పర అంగీకారంతో వివాహ బంధాన్ని రద్దు చేయాలని కోరుతూ జూలై 22న సంయుక్త పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా, పాయల్ 1994లో వివాహం చేసుకున్నారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో పనిచేస్తున్న సమయంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి, ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి జహీర్, జమీర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే 2009 నుంచే ఇద్దరూ విడిగా నివసించడం ప్రారంభించగా, 2011లో తమ దాంపత్య జీవితం ముగిసిందని ఒమర్ అబ్దుల్లా బహిరంగంగా ప్రకటించారు. విడాకుల కోసం ఒమర్ అబ్దుల్లా ముందుగా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించినప్పటికీ, 2016లో ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేశారు. 2023 డిసెంబర్‌లో హైకోర్టు కూడా ఫ్యామిలీ కోర్టు తీర్పును సమర్థిస్తూ, పాయల్‌కు నెలకు రూ.1.5 లక్షల భరణం, కుమారుడి విద్య కోసం అదనంగా నెలకు రూ.60 వేల చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వును సుప్రీంకోర్టులో సవాలు చేసిన ఒమర్ అబ్దుల్లా కేసు మధ్యవర్తిత్వానికి వెళ్లింది. అక్కడ ఇరు పక్షాలు పరస్పర అవగాహనకు వచ్చి, అన్ని వివాదాలకు ముగింపు పలకడంతో సుప్రీంకోర్టు వారి విడాకులకు అధికారికంగా ఆమోదం తెలిపింది.

# సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

బాధ్యతలు నిర్వహిస్తోంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు చైనా మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. జిన్‌పింగ్ ఢిల్లీలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని ఈ పరిణామాలపై అవగాహన ఉన్న వర్గాలు తెలిపినట్లు సమాచారం. అయితే జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు చైనా లేదా భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడికి భారత్ ఇప్పటికే అధికారిక ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారానికి బ్రిక్స్ ఒక ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. బ్రిక్స్ సహకారానికి చైనా అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని తెలిపారు. ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్.. శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చైనా పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి జిన్‌పింగ్ హాజరుపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఆయన చేపట్టే తొలి భారత పర్యటనగా ఇది నిలవనుంది. చివరిసారిగా జిన్‌పింగ్ 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో తమిళనాడులోని మామల్లపురంలో ప్రధాని మోడీతో రెండో అనధికారిక శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. అనంతరం 2020లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవ డంతో భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరోవైపు ప్రధాని మోడీ 2025లో చైనాలో పర్యటించారు. టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి.బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా భారత్‌కు వచ్చే అవకాశం ఉందని క్రెమ్లిన్ ఇప్పటికే ధ్రువీకరించింది. బ్రిక్స్ సభ్యదేశమైన ఇరాన్ కూడా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఇరాన్ నుంచి ఏ స్థాయి ప్రతినిధి బృందం హాజరవుతుందన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా.. బంగ్లాదేశ్ కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో అత్యున్నత స్థాయిలో పాల్గొనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని బంగ్లాదేశ్ ప్రధానికి ప్రధాని మోడీ ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ ఆహ్వానాన్ని ప్రస్తుతం సమీక్షిస్తున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రహ్మాన్ బుధవారం తెలిపారు. బ్రిక్స్ కూటమిలో తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్నాయి. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2025లో ఇండోనేషియా కూడా కూటమిలో సభ్యత్వం పొందింది. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తుండటంతో.. సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న శిఖరాగ్ర సమావేశంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

## గోదావరి వరద ఉధృతి

- ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం
- గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి
- ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశాలు

హైదరాబాద్,జూలై31 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి, గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## ఈఎస్ఐ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించి మెరుగైన వైద్యం అందించాలి: సీపీఎం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రిని శుక్రవారం సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ప్రాంత కమిటీ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వైద్యుడు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీఎం రామగుండం ప్రాంత కార్యదర్శి ఎం. రామాచారి మాట్లాడుతూ, సుమారు 25 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఈఈస్ఐ వైద్య కేంద్రం ద్వారా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ, ఎరువుల సంస్థ, సింగరేణి, మున్సిపాలిటీ, రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలకు వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. సుమారు 40 వేల కుటుంబాలకు చెందిన లక్షా 60 వేల మంది బయటి రోగులకు ఈ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందుతున్నప్పటికీ, సరిపడా వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఆసుపత్రిలో ఐదుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒకరే పనిచేస్తున్నారని, ఆయన కూడా తాత్కాలిక బదిలీపై విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరీక్షల విభాగం ఉన్నప్పటికీ అవసరమైన పరీక్షలు నిర్వహించడం లేదని, గతంలో ఉన్న గుండె పరీక్ష సౌకర్యం కూడా ప్రస్తుతం లేకపోవడంతో చిన్నచిన్న పరీక్షల కోసం సైతం ప్రైవేటు ప్రయోగశాలలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు అవసరమైన టిటానస్ ఇంజక్షన్ కూడా అందుబాటులో లేదని తెలిపారు.ఆసుపత్రి భవనంలోని గదుల్లో వర్షపు నీరు కారుతోందని, భవనం శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే మరో భవనానికి తరలించాలని డిమాండ్ చేశారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు వచ్చినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టి, పూర్తిస్థాయి వైద్యులను నియమించి కార్మికులు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, ఎన్. బిక్షపతి, జి. లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, గుండు కనకయ్య, టి. రవీందర్, జి. నాగభూషణం, బి. అశోక్, పవన్, సంజీవ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బొచ్చు శంకర్‌కు ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకుడు బొచ్చు శంకర్‌ను శుక్రవారం ఎయిట్ ఇంక్లైన్ కాలనీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు.

### ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్

జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరంఅల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, ఏఐటీయూసీ కేంద్ర కమిటీ నాయకుడు కందుకూరి రాజారత్నం బొచ్చు శంకర్‌కు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ దళిత, బహుజన, అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బొచ్చు శంకర్ అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డును ప్రదానం చేయడం అభినందనీయమని, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ద్వారా ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొచ్చు శంకర్‌కు అభినందనలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో శనిగరపు పోచయ్య, బైరం సదానందం, మేకల సురేష్, గుడిశాల రాజశేఖర్, పశువుల సురేష్, బొల్లి మల్లేష్, ఎల్లావుల రాములు, వేముల శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, నీలం మదన్‌మోహన్, పాముల నాగేశ్వరరావు, రామగిరి రమేష్, భోగే వెంకటేష్, సంగీ రవీందర్, మహమ్మద్ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ పోరట్‌పల్లి కాలనీలో బురదమయమైన రోడ్లు.. వెంటనే చర్యలు తీసుకోవాలి






జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం నగరపాలక సంస్థ 2వ డివిజన్ పరిధిలోని న్యూ పోరట్‌పల్లి కాలనీలో రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్టీపీసీ పట్టణ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు ఈదునూరి శ్రీకాంత్ ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్ నిర్లక్ష్యం కారణంగా కాలనీవాసులు నిత్యం అవస్థలు పడుతున్నారని విమర్శించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయిందని, దీంతో ప్రజల రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. నిత్యావసరాల కోసం బయటకు వెళ్లే ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు బురదలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.న్యూ పోరట్‌పల్లి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈదునూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నస్పూరి నాగలక్ష్మి, కాటుకూరి కనకలక్ష్మి, గోశిక శ్రీనివాస్, బోగే నారాయణ, కే. సమ్మయ్య, బాకీ స్వామి, బి. కొమరయ్య, ఎం. రమేష్, కె. అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ వన్ లో వరద ప్రాంతాలను సందర్శించిన జిఎం, ఏఐటియుసి నేతలు





- **2ఏ ఇంక్లైన్ అండర్ బ్రిడ్జి కాలువ ఆధునీకరణ చేస్తాం - జి.ఎం. లలిత్ కుమార్.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి రామగుండం వన్ ఏరియాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఉదయ్ నగర్, 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతాలను శుక్రవారం ఆర్జీ వన్ జి.ఎం.లలిత్ కుమార్, సివిల్ డి.జి.ఎం వరప్రసాద్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువలో వరద ప్రవాహాన్ని మరియు క్వార్టర్ల లో మురికి నీరు, వరద నీరు బయటకు వెళ్ళక నివాసాల్లో ఉండడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయని ఏఐటియుసి చేసిన విజ్ఞప్తి మేరకు జి.ఎం తో సహా అధికారులు పరిశీలించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జి.ఎం. లలిత్ కుమార్ మాట్లాడుతూ 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువను ఆధునీకరణ పనులు చేపడతామని, కంపెనీ క్వార్టర్ల లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ ఆర్జీ వన్ పరిధిలోని క్వార్టర్ల డ్రైనేజీ వ్యవస్థ గత 30 సంవత్సరాల క్రితం నిర్మించబడిందని, పందికొక్కులు తోడడంతో పైపులు పూర్తిగా పగిలి మురికి బయటకు వస్తుందని, దీనివల్ల దుర్వాసనతో కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువ నిర్మాణంతో పాటు సెక్టార్-1, సెక్టార్-2 క్వార్టర్లలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి, కార్మిక కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్







గోదావరి తల్లికి వాయినం సమర్పించి ప్రత్యేక పూజలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం నియోజకవర్గంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద ప్రవాహం, నీటి మట్టం, జలాశయ పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గోదావరి తల్లికి సంప్రదాయబద్ధంగా వాయినం సమర్పించిన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను కాపాడాలని గోదావరి తల్లిని ప్రార్థించారు.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, వరద పరిస్థితులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఉరిమెట్ల రాయలింగు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 11 ఇంక్లైన్ లో పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : జీడీకే--11 ఇంక్లైన్ గనిపై శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి. మల్లికార్జున్ పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన పి. మల్లికార్జున్, ఆయన సతీమణిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహించిన కాలంలో కార్మికుల సంక్షేమంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మల్లికార్జున్ అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ప్రజాసేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు.అంతకుముందు గనిపై ఉన్న మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కార్మికులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన రవీందర్ రెడ్డికి ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి రామగుండం ఏరియా--1లో పర్సనల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన ముప్పిడి రవీందర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా--1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ రవీందర్ రెడ్డికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రవీందర్ రెడ్డి సేవా కాలంలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ యాజమాన్యం, కార్మిక సంఘాలు, ఉద్యోగుల మధ్య సమన్వయం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమం, పారదర్శక పరిపాలన, మానవ వనరుల నిర్వహణలో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా మంచి ఆరోగ్యం, ఆనందంతో సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన సేవా కాలంలో సహకరించిన యాజమాన్యం, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సహోద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, నూతన పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లగౌడ్, డిప్యూటీ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, రాజాజీ, ఏజీఎం (ఈఅండ్‌ఎం), సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి, జీఎం కార్యాలయ ఇన్‌చార్జి రాజు, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, పీవో దేవాచారి, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన రెడ్డి మల్ల తిరుపతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం ఏరియా.1 పర్సనల్ మేనేజర్‌గా రెడ్డిమల్ల తిరుపతి బాధ్యతల స్వీకరణ నూతన పర్సనల్ మేనేజర్‌కు జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ శుభాకాంక్షలురామగుండం ఏరియా.1లో పర్సనల్ మేనేజర్‌గా రెడ్డిమల్ల తిరుపతి శుక్రవారం అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ నూతన పర్సనల్ మేనేజర్‌ను అభినందించి, ఉద్యోగులు, కార్మికులు మరియు యాజమాన్యం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. తమ పరిపాలనా అనుభవం, సమర్థ నాయకత్వంతో పర్సనల్ విభాగాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.అదే సందర్భంగా, పదవీ విరమణ పొందుతున్న పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా, సాదరంగా రెడ్డిమల్ల తిరుపతి ని పర్సనల్ మేనేజర్ కు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, పీవో దేవాచారి, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో నూతన పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

### భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు

# ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండాలి





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భూగర్భ జల మట్టం పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ తమ నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు మరియు ఇతర భవనాలలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. భవన నిర్మాణ అనుమతి పొందే సమయంలో ఇంకుడు గుంత (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్) నిర్మాణానికి సంబంధించి హామీగా కొంత రుసుము చెల్లించాల్సి ఉండగా ఇంకుడు గుంతను కూడా పూర్తి చేసి, దానికి సంబంధించిన ఫోటోలు , వివరాలను సమర్పిస్తే సదరు డిపాజిట్ రుసుమును పూర్తిగా తిరిగి వాపసు చేయడం జరుగుతుందని తెలిపారు. జల్ సంచయ్ జన భాగీదారి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో కూడా పలు చోట్ల వర్షపు నీటి సంరక్షణా నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు . ప్రస్తుతశీ విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును వృథా కాకుండా భూగర్భ జలాల్లోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమైనందున ప్రజలు స్పందించి స్వచ్ఛందంగా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని కోరారు. నీటి సంరక్షణలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములైతే భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా నీటి వనరులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఇప్పటికే వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారు వాటిని శుభ్రపరిచి సక్రమంగా పనిచేసే విధంగా నిర్వహించుకోవాలని సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పి హెచ్ వర్కర్ గా పని చేసే పంగ దేవయ్య శుక్రవారం పదవీ విరమణ పొందగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు . ప్రభుత్వ వాహనంలో ఎక్కించి సాగనంపారు . పని పట్ల అంకితభావంతో సుమారు ముప్పది సంవత్సరాలుగా గైర్హాజరు కాకుండా క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించారని సహచర సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు . నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్, జూనియర్ అసిస్టెంట్ నాయిని చంద్రా రెడ్డి , సానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ సిద్ధిఖ్ నగర్‌లో గ్రీన్ డే, రైనీ డే వేడుకలు



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఎంపీపీఎస్ సిద్ధిఖ్ నగర్ పాఠశాలలో గ్రీన్ డే, రైనీ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, వర్షాకాల ప్రాముఖ్యత మరియు నీటి సంరక్షణపై నిర్వహించిన వివిధ అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, నృత్యాలు, సృజనాత్మక ప్రదర్శనల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని అందించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్. బాలమణి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సభ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గుల్షన్ నగర్ నాలా శుభ్రత పనులు పూర్తి

- అధికారులకు ఆంజనేయులు సాగర్ కృతజ్ఞతలు



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: అంజయ్యనగర్ డివిజన్ గతంలో గుల్షన్ నగర్ బస్తీలోని నాలాలో పేరుకుపోయిన చెత్త కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ కి వినతిపత్రం సమర్పించి, నాలాలోని చెత్తను తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సంబంధిత ఏఈ రాకేష్ కి ఆదేశాలు జారీ చేయగా, అధికారులు ప్రత్యేక బృందాన్ని వాహనాలతో పంపించి గుల్షన్ నగర్ నాలాను పూర్తిగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అంజయ్యనగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ, అంజయ్య నగర్ డివిజన్ తరఫున, ముఖ్యంగా గుల్షన్ నగర్ పీజేఆర్ నగర్ కాలనీ ప్రజల తరఫున మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, ఏఈ రాకేష్ కి శానిటేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై ఇలాగే వేగంగా స్పందిస్తూ, ప్రజలతో సమన్వయంగా పనిచేసి ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి అంశంపై నిరంతరం అధికారులతో కలిసి పనిచేస్తామని ఆంజనేయులు సాగర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ అక్షరం ప్రతినిధి: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువు సమీపిస్తున్నందున ప్రతి ఓటరు తమ దరఖాస్తును సకాలంలో పూర్తి చేసి సంబంధిత బీఎల్‌వోకు సమర్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు అని అన్నారు. ఓటు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచడమే కాకుండా వ్యవస్థలో మార్పుకు నాంది పలకగలరని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ అమూల్యమైన హక్కును ఎవరూ కోల్పోకూడదని సూచించారు. కొండాపూర్, అంజయ్య నగర్ డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి, ఓటర్లకు ఎస్ఐఆర్ దరఖాస్తుపై అవగాహన కల్పించారు. ఈ నెల 3వ తేదీతో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఇంకా ఎన్యుమరేషన్ పూర్తి చేయని ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి అవసరమైన వివరాలను సమర్పించాలని షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

## రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: మల్లయ్య యాదవ్



సూర్యాపేట / జూలై 31 / అక్షరం న్యూస్:

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని వీరబోయిన లింగయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజబోయిన సుమన్, ప్రధాన కార్యదర్శి పరాల సాయి, గణేష్, శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు కౌన్సిలర్లే కీలకం....





**• గార్బేజ్ మేనేజ్‌మెంట్‌పై మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ...**

సూర్యాపేట /నేరేడుచర్ల /జూలై 31: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లకు ఘన వ్యర్థాల (సాలిడ్ వేస్ట్) నిర్వహణపై ప్రత్యేక ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల పాత్ర, బాధ్యతలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఎస్‌డబ్ల్యూఎం) రూల్స్--2026, పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, మున్సిపల్ రెవెన్యూ వనరులు, పన్నుల వసూళ్లు, ఇంటి వద్దే వ్యర్థాల వర్గీకరణ, వ్యర్థాల సేకరణ, ట్యాక్స్ మ్యాపింగ్, ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ల బాధ్యతలు, ప్రభావవంతమైన సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీల్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో నేరేడుచర్ల మున్సిపాలిటీకి చెందిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## వేతన శ్రేణి కోసం వీబీజీఆర్ఏఎం-జీ ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన...





సూర్యాపేట /నేరేడుచర్ల / జూలై 31 / అక్షరం న్యూస్:

వీబీజీఆర్ఏఎం-జీ (ఎదీ+=ూవీ +) ఉద్యోగులకు వేతన శ్రేణి (పే స్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వీబీజీఆర్ఏఎం-జీ జేఏసీ పిలుపు మేరకు నేరేడుచర్ల మండలంలోని ఉద్యోగులు శుక్రవారం నుంచి పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వ రా ట ్లా డ ు త ూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తాము నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు తగిన వేతన శ్రేణి లేకపోవడంతో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి వీబీజీఆర్ఏఎం-జీ ఉద్యోగులకు వేతన శ్రేణి మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు శాంతియుతంగా పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు "మా సేవలకు గుర్తింపు కావాలి... మా హక్కుగా వేతన శ్రేణి కావాలి" అంటూ నినాదాలు చేశారు.





## ఆగస్టు 10న ఎఫ్‌టీఏకు వ్యతిరేకంగా భారీ నిరసనలు: ధనుంజయ నాయుడు



సూర్యాపేట /నేరేడుచర్ల / జూలై 31 / అక్షరం న్యూస్:

భారత్--అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా వెయ్యి ప్రాంతాల్లో భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు. నేరేడుచర్లలో శుక్రవారం జరిగిన తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు మద్దతు ధర, సమగ్ర రుణమాఫీ, రైతు కుటుంబాలకు పరిహారం, విద్యుత్ ప్రైవేటీకరణ రద్దు తదితర డిమాండ్లతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. సమావేశంలో సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు ఘన సత్కారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారికి ఆత్మీయ వీడ్కోలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సంజీవయ్యను శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమైన ఘట్టమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన సంజీవయ్య సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా మీకు ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మీరు, మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, మీ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, ఆర్ఐ రమేష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్‌టీపీసీలో భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: జగదాచార్యులు త్రిదండి చిన్న రామానుజ జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎన్‌టీపీసీ చిలుకలయ్య ఆలయంలో భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. శ్రీ అహోబిల జీయర్ స్వామి సూచనల మేరకు, కేంద్ర వికాస తరంగిణి రూపొందించిన "శ్రీరాముని మదిలో నింపండి -- శ్రీరాముని మదిలో చేరండి" అనే కార్యక్రమంలో భాగంగా నిత్య గృహ సత్సంగం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఈ పారాయణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని భక్తిపూర్వకంగా పారాయణం చేసి జీయర్ స్వామి తిరునక్షత్ర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం యతిరాజ వింశతి, దాతీ పంచకం, జీయర్ మంగళం పారాయణం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గృహ సత్సంగ కార్యక్రమాన్ని చిట్నేని సుకన్య--సతీష్ రావు దంపతులు, భీమునిపట్నం, ఎన్‌టీపీసీ జ్యోతినగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌టీపీసీ వికాస తరంగిణి శాఖ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీమన్నారాయణుని నామస్మరణ చేశారు.

## వీర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం.. 121 మందికి వైద్య పరీక్షలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ సూచనలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు పట్టణ 21వ డివిజన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బి. మాణికేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 121 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పవిత్ర, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరాములు శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ప్రజలకు తాగునీటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇన్‌చార్జి కొకిరాల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ఎన్. పారిజాతం, ఎం. తిరుపతి, ఏఎన్ఎంలు జయ ప్రభావతి, శ్రీమతి, ఆశా కార్యకర్తలు ఎం. రజిత, ఏ. అనంతలక్ష్మి, శానిటరీ సూపర్‌వైజర్ ఏ. శ్రీనివాస్, గ్రామ పెద్దలు అర్జున్ రావు, జూపల్లి వేణు, బాదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: పట్టణంలోని కళ్యాణ్‌నగర్ రాజస్థాన్ భవన్‌లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 72 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, శస్త్రచికిత్స అవసరమైన 38 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలు ఉన్న మిగిలిన వారిని ప్రస్తుతం పంపకుండా, వారి ఆరోగ్య పరిస్థితి అనుకూలించిన తర్వాత నిర్వహించే తదుపరి శిబిరంలో శస్త్రచికిత్స కోసం తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ చిద్రల నాగరాజు, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని అధ్యక్షుడు చిట్టిమల కిషోర్, కార్యదర్శి అల్లాడి నాగరాజు, కోశాధికారి చింతకింది కృష్ణ, లియో టు లయన్ కోఆర్డినేటర్ నార్ల ప్రసాద్, జోన్ చైర్మన్ కొమరవెల్లి సుధాకర్, లక్ష్మీవాణి, లయన్స్ క్లబ్ ఆఫ్ లక్ష్మీనగర్ అధ్యక్షుడు అనఘం కృష్ణమూర్తి, జిల్లా విజన్ కోఆర్డినేటర్ చందర్ గుప్తా, జిల్లా కంటి శిబిరాల స్క్రీనింగ్ కోఆర్డినేటర్ మామిడిపల్లి శ్రీధర్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షుడు కోదాటి ప్రవీణ్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి అధ్యక్షుడు కొమరవెల్లి రాహుల్‌తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 31: గుండెపోటుతో మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, బొల్లం రాజీవ్, ఎడ్ల బాలరాజు, అశోక్, ప్రసాద్, అరుణ్, లోక్కుంట్ల సృజన్, హరీష్, ముసిపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించే వరకు పెన్‌డౌన్

- పేస్కేల్ వేతనాలు పెంపు కోసం ఈజీఎస్ ఉద్యోగాలు ఆందోళన
- ఈజీఎస్ ఉద్యోగాల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి..
- ఏపీవో కుమారస్వామి..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 31/అక్షరం న్యూస్:–

వేతనాల పెంపు పే స్కేల్ అమలు ఉద్యోగ భద్రతతో పాటు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన పెన్‌డౌన్ ఉద్యమాన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీవో కుమారస్వామి కోరారు. జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఈజీఎస్ ఉద్యోగులు పెన్‌డౌన్ నిర్వహించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీవో కుమారస్వామి మాట్లాడుతూ ఈజీఎస్ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా గ్రామీణాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే పే స్కేల్ అమలు చేయడంతో పాటు కనీస వేతనాలను పెంచి. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెలవులు సర్వీస్ నిబంధనలు ఇతర సంక్షేమ సౌకర్యాలను కూడా అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీ.రమేష్, టి. రవి, కొయ్యడ శ్రీనివాస్, జే. సుదర్శన్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏఎస్ఐ కొంకటి సంజీవ్‌కు ఘన సన్మానం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కొంకటి సంజీవ్‌కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం నిర్వహించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ సహజమైన ఘట్టమని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన కొంకటి సంజీవ్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందుతుందని తెలిపారు. సంజీవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, వారి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధి మిట్టపల్లి రాజేందర్ కుమార్, పానుగంటి రాయలింగు, కొంకటి కనకరాజ్, కొంకటి సిద్ధార్థ, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించే వరకు పెన్‌డౌన్






- పేస్కేల్ వేతనాలు పెంపు కోసం ఈజీఎస్ ఉద్యోగాలు ఆందోళన
- ఈజీఎస్ ఉద్యోగాల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి..
- ఏపీవో కుమారస్వామి..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 31/అక్షరం న్యూస్:–

వేతనాల పెంపు పే స్కేల్ అమలు ఉద్యోగ భద్రతతో పాటు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన పెన్‌డౌన్ ఉద్యమాన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీవో కుమారస్వామి కోరారు. జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఈజీఎస్ ఉద్యోగులు పెన్‌డౌన్ నిర్వహించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీవో కుమారస్వామి మాట్లాడుతూ ఈజీఎస్ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా గ్రామీణాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే పే స్కేల్ అమలు చేయడంతో పాటు కనీస వేతనాలను పెంచి. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెలవులు సర్వీస్ నిబంధనలు ఇతర సంక్షేమ సౌకర్యాలను కూడా అమలు చేయాలని కోరారు.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీ.రమేష్, టి. రవి, కొయ్యడ శ్రీనివాస్, జే. సుదర్శన్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి ప్రభుత్వ విప్






ఓదెల పెద్దపల్లి జూలై 31అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముందుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాణ్యత కూడిన పనులను త్వరగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తుల మెరుగైన సౌకర్యం చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య తో పాటు డైరెక్టర్లు మరియు నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ గుండేటి ఐలయ్య యాదవ్. గోపు నారాయణరెడ్డి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఆనారోగ్య సమస్యలతో ఉరి వేసుకొని ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 31: ఆనారోగ్య సమస్యలతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మం డలంలోని నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల సీఎస్ఆర్ స్మార్ట్ సీటి కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గీసుకొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన దాసరి రవికిషోర్ (50) గతంలో లెక్చరర్గా పని చేసి ప్రస్తుతం ఉద్యోగం లేక ఇంటి వద్దే ఉండేవాడు. రవికిషోర్ భార్య అనసూయ జనగామ మండలం యశ్వంతపూర్ లోని రెహమాన్ బిఈడి కళాశాలలో పని చేసేవారు. గత రెండు సంవత్సరాలుగా దంపతులిరువురు నిడిగొండలోని సీఎస్ఆర్ స్మార్ట్ సిటీ కాలనీలో నివాసముండే వారు. రెండు రోజుల క్రితం వారు నిడిగొండ సీఎస్ఆర్ స్మార్ట్ సీటి నుండి జనగామ పట్టణం లోని భవాని నగర్ కు నివాసం మార్చారు. మృతుడు గురువారం హైదరాబాద్కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి నిడిగొండలోని సీఎస్ఆర్ స్మార్ట్ సిటీకి వెళ్లి అక్కడ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆనారోగ్య సమస్యలతో పాటు మద్యానికి బానిస కావడం వల్ల జీవితంపై విరక్తి చెంది తనకు తానే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు

## నెయ్యి రుచికరమైన ఆహారంగానే కాదు, ఆరోగ్య సమస్యలను తగ్గించడంలోనూ ఇలా పనిచేస్తుంది..



నెయ్యిని ఆహారంలో భాగంగా తీసుకోవడం భారతీయ ఇళ్లలో సర్వసాధారణం. అయితే ఈ నెయ్యి కేవలం రుచిని పెంచడానికే కాదు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేదం పేర్కొంటోంది. ఈ చిట్కాలను వైద్య సలహాతో మాత్రమే పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నెయ్యిని భారతీయ సంప్రదాయంలో ఎంతో విలువైన ఆహారంగా భావిస్తారు. బలహీనత, పొడి చర్మం, కీళ్ల నొప్పులు వంటి అనేక సమస్యలకు ఇది ఉపయోగపడుతుందని చాలాకాలంగా విశ్వసిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణం చల్లగా ఉన్న సమయంలో శరీరానికి వెచ్చదనం అందించడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చాలామంది రోజువారీ ఆహారంలో నెయ్యిని తప్పకుండా చేర్చుకుంటారు. జలుబు, ముక్కు దిబ్బడ లేదా సైనసైటిస్ వంటి సమస్యలు వచ్చినప్పుడు కూడా నెయ్యితో చేసే కొన్ని ఇంటి చిట్కాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో ఒకటి నెయ్యిలో కొన్ని వెల్లుల్లి రెబ్బలను స్వల్పంగా వేయించి గోరువెచ్చగా తినడం. ఇది శరీరానికి వేడి అందించి ఉపశమనం కలిగిస్తుంది.

### చలి ప్రభావం ఎక్కువగా ఉంటే..

మరో సంప్రదాయ పద్ధతి ఏమిటంటే.. గోరువెచ్చని నెయ్యిని ఛాతి, చేతులు, కాళ్లపై మర్దనా చేయడం. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు శరీరంలోని ఈ భాగాల ద్వారా చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. నిద్రపోయే ముందు కొద్దిగా గోరువెచ్చని నెయ్యిని చేతులు, కాళ్లకు రాస్తే శరీరం వెచ్చగా ఉండటంతోపాటు చర్మం పొడిబారకుండా కూడా సహాయపడుతుంది. ఆయుర్వేదంలో నస్య (ఛీంఖు) అనే చికిత్సా విధానంలో గోరువెచ్చని స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ముక్కులో కొన్ని చుక్కలు వేయడం గురించి కూడా ప్రస్తావిస్తారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఈ విధానం పాటిస్తే ముక్కు దిబ్బడ తగ్గి ఉపశమనం లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తీవ్రమైన దిబ్బడ ఉన్నప్పుడు ఉదయం, రాత్రి నిద్రకు ముందు రోజుకు రెండు సార్లు చేయవచ్చని కూడా పేర్కొంటున్నారు.

### స్వచ్ఛమైన ఆవు నెయ్యిని వాడాలి..

అయితే ఈ విధానాన్ని తప్పనిసరిగా అనుభవం ఉన్న ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి. ఉపయోగించే నెయ్యి స్వచ్ఛమైన ఆవు పాలతో తయారైనదై ఉండాలి. అలాగే అది కేవలం గోరువెచ్చగా మాత్రమే ఉండాలి; ఎక్కువ వేడిగా ఉంటే ముక్కు లోపలి భాగానికి హాని కలిగించే ప్రమాదం ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇంటి చిట్కాలు కొంత ఉపశమనం ఇస్తాయి. అయితే జలుబు, ముక్కు దిబ్బడ లేదా సైనస్ సమస్యలు ఎక్కువ రోజులు కొనసాగినా, జ్వరం, తీవ్రమైన నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించినా స్వయంగా చికిత్స చేసుకోకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## మందమర్రి పోలీస్ స్టేషన్ తనిఖీ

- కేసులు, పిర్యాదులు పెండింగ్ లో ఉండరాదు.
- బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 31/ అక్షరం న్యూస్–: వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, బెల్లంపల్లి సబ్‌డివిజన్‌లోని



మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఫిర్యాదులు, కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్‌లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ



కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,బాధ్యత అని పేర్కొన్నారు. సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో మందమర్రి సీఐ పి. రమేష్, మందమర్రి ఎస్ఐ గోపతి నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంధమల్ల గ్రామంలో బాధిత కుటుంబానికి బొత్త ఫౌండేషన్ అండ



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 31 / : శుక్రవారం రోజు తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన నాగయ్య పెల్లి నరసమ్మ ఇటీవల మరణించడంతో, ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజం వంశీ, వార్డు సభ్యులు జక్కుల శ్రీశైలం, సత్యనారాయణ, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, నాగయ్య, పెల్లి శంకర్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజారోగ్యానికి రక్షణ ఎక్కడ..?






- కెమిలాయిడ్స్ పరిశ్రమకు ఎదురుగా 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి
- గాలి, నీటి నాణ్యతపై స్థానికుల్లో ఆందోళన
- కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరం

భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /జూలై 31/అక్షరం న్యూస్ :–అశ్వారావుపేట పట్టణంలోని సత్తుపల్లి రోడ్డులో ఉన్న కెమిలాయిడ్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ప్రస్తుతం ప్రజారోగ్య పరిరక్షణ కోణంలో చర్చనీయాంశంగా మారింది. పరిశ్రమకు ఎదురుగా రోడ్డుకు అవతల ప్రభుత్వం 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మిస్తోంది. ఆస్పత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత రోజూ వందలాది మంది రోగులు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉండటంతో పరిశ్రమ పరిసరాల పర్యావరణ భద్రతపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

### కాలుష్య నియంత్రణకు అత్యంత ప్రాధాన్యం

రసాయన పరిశ్రమలలో గాలి ఉద్గారాలు, వ్యర్థ జలాలు, ఘన వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకమైన అంశాలు. కాలుష్య నియంత్రణ వ్యవస్థలు ఎల్లప్పుడూ సమర్థవంతంగా పనిచేయడం, వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేయడం, పర్యావరణ ప్రమాణాలను కచ్చితంగా పాటించడం తప్పనిసరి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకున్నా ప్రజారోగ్యం, భూగర్భ జలాలు, పరిసర పర్యావరణంపై ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

### ఆస్పత్రి సమీపంలో పరిశ్రమ... ప్రజల్లో ఆందోళన

ప్రభుత్వ ఆస్పత్రి పూర్తయిన తర్వాత అత్యవసర చికిత్సలు, ప్రసూతి సేవలు, చిన్నారుల వైద్యం, వృద్ధులకు వైద్య సేవలు పెద్ద ఎత్తున అందనున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్పత్రి పరిసరాల్లో గాలి నాణ్యత, నీటి నాణ్యత, దుర్వాసన, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

### నిరంతర పర్యవేక్షణతోనే భరోసా

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల శాఖ, జిల్లా యంత్రాంగం పరిశ్రమలో అమలవుతున్న కాలుష్య నియంత్రణ చర్యలు, భద్రతా ప్రమాణాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, పర్యావరణ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పరిశ్రమలు అభివృద్ధికి అవసరమే అయినప్పటికీ, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఏమాత్రం భంగం కలగకుండా అన్ని నిబంధనలు కచ్చితంగా అమలు కావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గోదావరి వరద ఉధృతిపై ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి





- మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలి.

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూలై 31 / అక్షరం న్యూస్ –:

గోదావరి నదిలో వరద ఉధృతి మరింత పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు మండలాలకు చెందిన గోదావరి పరివాహక ప్రాంతాల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోందన్నారు. సమ్మక్క బ్యారేజ్ వద్ద సుమారు 14. 6 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

గోదావరి పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రమాదం సంభవించే అవకాశమున్న ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని, అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

గర్భిణీలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వారిని ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఇప్పటివరకు 17 మంది గర్భిణీలను సురక్షితంగా ఆరోగ్య కేంద్రాలకు తరలించామని, మరో 10 మందిని తరలించే ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్‌కు వివరించారు.

గోదావరి పరివాహక ప్రాంతాల్లో అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంబులెన్స్‌లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని, వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

వరద నీరు రహదారులపైకి వచ్చే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి భారీ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వాగులు, వంకలు, వరద నీటితో నిండిన రహదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు దాటకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలు పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, వాగులు, నదీ తీర ప్రాంతాలకు వెళ్లకుండా అటవీశాఖ అధికారులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ సందర్శకులను అనుమతించరాదని స్పష్టం చేశారు.

వరద ప్రభావానికి గురయ్యే అవకాశమున్న వృద్ధాశ్రమాలు, పాఠశాలలు, విద్యాలయ వసతి గృహాలను ముందుగానే గుర్తించి అక్కడ ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు, ఇతర బలహీన వర్గాల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.



పునరావాస కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రమైన భోజనం, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో వరద ప్రభావిత ప్రజల కోసం మొత్తం తొమ్మిది పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైతే అదనపు పునరావాస కేంద్రాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల్లోని ప్రతి గ్రామంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

టెలి కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు, వైద్య ఆరోగ్య, అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల వికాసానికి సమగ్ర కృషి





- మౌలిక వసతులు, రవాణా మెరుగుదపై ప్రత్యేక దృష్టి.
- ప్రణాళికాబద్ధంగా హైలెవెల్ వంతెనల నిర్మాణం పూర్తిచేస్తాం.
- ప్రజల అవసరాలు, సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం.
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / జూలై 31 / అక్షరం న్యూస్ –: ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర వికాసానికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల ఎ్ రి ది, లోని హేమచంద్రపురం – అనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ.7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా – పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హాతిరామ్, వీరబాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతాంగానికి సీతారామ జలాలు దక్కాలి

- పెండింగ్ పోడుపట్టాలు, పేదలకు ఇండ్లు దక్కేవరకు పోరాడుతాం.
- ఆగస్టు 6 నుంచి జిల్లాలో ప్రజా చైతన్య యాత్రలు.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / జూలై 31 / అక్షరం న్యూస్ –: సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతాంగానికి సాగు జలాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పాల్వంచలోని 'సిఆర్ భవన్'లో శుక్రవారం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల–పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా అర్హులైన రైతులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. నిరుపేదలకు ఇళ్లు, స్థలాలు కేటాయించడంలో తీవ్ర వైఫల్యం చెందిందని, ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, స్కీం వర్కర్ల జీవితాలతో ఆటలాడకుండా ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం సరికాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ఆగష్టు 6 నుండి 12 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ాఖ ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సారపాక--రెడ్డిపాలెం, తూర్వాక-- దుమ్ముగూడెం ప్రధాన రహదారులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూలై 31 / అక్షరం న్యూస్ –: గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం సారపాక--రెడ్డిపాలెం, తూర్వాక--దుమ్ముగూడెం ప్రధాన రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నీటి మట్టం మరింత పెరిగితే సారపాక--రెడ్డిపాలెం ప్రధాన రహదారిపై వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అవసరమైతే వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు, ప్రజలు ఎవరూ ఆ మార్గంలో ప్రయాణించకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం తూరుబాక --దుమ్ముగూడెం ప్రధాన రహదారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఆ మార్గంపై ఇప్పటికే వరద నీరు చేరడంతో రాకపోకలను నిలిపివేసి రహదారిని మూసివేసినట్లు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. రహదారి వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్ల వద్ద నిరంతరం పోలీసు బందోబస్తు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు వరద నీటిలో ప్రయాణించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలను వెంటనే అమలు చేయాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై సమరశంఖం పూరించాలి

- సామాన్యుల నడుం విరుస్తున్న ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి.
- జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి.
- ఆగస్టు 6 నుంచి రాష్ట్రవ్యాపితంగా విస్తృత ప్రజా చైతన్య యాత్రలు.
- సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.




భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / జూలై 31 / అక్షరం న్యూస్ –:కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల–పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యుల సమావేశం శుక్రవారం పాల్వంచలోని సిపిఐ కార్యాలయం 'సిఆర్ భవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో కేంద్రం విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకాన్ని పెంచేందుకు బ్యాలెట్ పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయంగా ముగియడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్బంధాలకు బెదరకుండా, మొక్కవోని దీక్షతో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడి తమ డిమాండ్లను సాధించుకున్న యువత పట్టుదలను ఆయన కొనియాడారు. దేశ యువత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తపలేదుని, జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు. దళిత, ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు, దాడులను అరికట్టాలని, పేదలకు సార్వత్రిక విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర పరిధిలోని ఈ ప్రధాన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, వారిని చైతన్యపరచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు పార్టీ ఆధ్వర్యంలో 'ప్రజా చైతన్య యాత్రలు' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పు.

- హైపర్‌సైట్'తో సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం.
- రేడియేషన్ థెరపీలో గేమ్ ఛేంజర్‌గా మారిన అడాప్టివ్ థెరపీ.
- 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ తప్పనిసరి.
- యశోద హాస్పిటల్స్ ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రవంతి.




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 31 / అక్షరం న్యూస్ –: క్యాన్సర్ మహమ్మారిపై పోరులో వైద్య రంగం మరో మైలురాయిని దాటిందని, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక 'హైపర్ సైట్ రేడియేషన్ థెరపీ అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రవంతి తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రవంతి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాప్తికి కారణాలు, ఆధునిక చికిత్స విధానాలపై వివరాలను వెల్లడించారు. సమాజంలో క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవనశైలి అని ఆమె పేర్కొన్నారు. పొగాకు నమలడం, ధూమపానం, కారమైన ఆహారాలు, కలుషితమైన తిండి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల 70 నుంచి 80 శాతం క్యాన్సర్లు వస్తున్నాయని తెలిపారు. కేవలం 10 నుంచి 15 శాతం మాత్రమే జన్యుపరంగా కుటుంబంలో ఎవరికైనా ఉంటే వస్తాయని స్పష్టం చేశారు. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి పద్ధతులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రవంతి తెలిపారు. అయితే ట్రీట్మెంట్ సమయంలో వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ వల్ల రోగులు మానసికంగా కుంగిపోకుండా, ఈ కొత్త అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ద్వారా సైడ్ ఎఫెక్ట్స్‌ను 50 నుంచి 60 శాతం వరకు తగ్గించవచ్చునని వెల్లడించారు. ప్రతిరోజూ ట్రీట్మెంట్ సమయంలో గడ్డ సైజులో వచ్చే మార్పులను, చుట్టుపక్కల ఉండే ఆర్గాన్స్ కదలికలను ఈ మిషన్ స్పష్టంగా గుర్తిస్తుందని, దీనివల్ల ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిలకుండా నేరుగా కణితిపైనే కచ్చితమైన రేడియేషన్ ఇవ్వవచ్చని, ఊపిరితిత్తులు లేదా ఛాతి భాగంలో శ్వాస తీసుకోవడం వల్ల కదిలే కణితులను కూడా బ్రీదింగ్ సైకిల్ ట్రాకింగ్ ద్వారా కచ్చితంగా గుర్తించి చికిత్స అందించవచ్చని తెలిపారు. పాతకాలపు మిషన్లతో పోలిస్తే ఇందులో ట్రీట్మెంట్ సమయం చాలా తక్కువగా ఉంటుందన్నారు. రోగులు ఎక్కువసేపు శ్వాస బిగబట్టాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలోనే చికిత్స పూర్తవుతుందన్నారు. రోజూ మారుతున్న శరీర పరిస్థితులను బట్టి చికిత్సను అడాప్ట్ చేసుకునే అద్భుతమైన అవకాశం ఈ హైపర్ సైట్ ద్వారా లభిస్తుందని ఆమె వివరించారు. సికింద్రాబాద్ ?యశోద హాస్పిటల్స్ తీసుకువచ్చిన ఈ హైపర్ సైట్ మిషన్ ఇమేజ్ గైడెడ్ రేడియో థెరపీలో ఒక విప్లవాత్మక మార్పు అని డాక్టర్ శ్రవంతి పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రాణాలను కాపాడుకోవాలని చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్వో లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

- కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై కీలక చర్చ.




యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 31 / : హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ నిర్ణయం కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య , కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కురుమల సంక్షేమం, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు....

## ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న అధికారులు

- వర్షపు నీటిలో తడుస్తున్న మనూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం.
- ఏక్షణంలో ఏ పెచ్చు ఊడిపడుతుందోనని భయంలో ఉద్యోగులు, ప్రజలు.



సంగారెడ్డి జిల్లా/ మనూర్ / జూలై 31 / అక్షరం న్యూస్ :మండల కేంద్రమైన మనూ ర్ లోకురుస్తున్న భారీ వర్షానికి మనూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవ నం తీవ్రంగా దెబ్బతిన్నది. భవనం పైకప్పు సీలింగ్ ఊడిపడి, లోపలి ఇనుప కడ్డీలు బ యటకు కనిపిస్తుండటంతో భయాందోళన వ్యక్తమవుతోంది. వర్షపునీరు నిరంతరం కా రడం వల్ల భవనంలోపల ప్లాస్టరింగ్ నాని పోయిభారీ పెచ్చులుఊడి పడుతున్నాయిఇనుపరాడ్లు. సీలింగ్ ఊడిపోవడంతో లోపలి ఐరన్ కడ్డీలు పూర్తిగా తుప్పపట్టి బయ టకు తేలాయి. కంప్యూటర్లు,రికార్డులకు ముప్పు ఉంది. వర్షంనీరు కార్యాలయంలో కి చేరడంతో ప్రభుత్వ రికార్డులు, కంప్యూటర్లు పాడయ్యే ప్రమాదం ఏర్పడిందనీ సిబ్బం ది, కార్యాలయానికి వచ్చే మండలానికి చెం దిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణభయంలో ఉద్యోగులు. ఏ క్షణంలో పై కప్పు పెచ్చులు మీద పడతాయో అని భ యపడుతూనే విధులు నిర్వర్తిస్తున్నారు. ?వ చ్చేవారికి ప్రమాదం వివిధ పనుల నిమిత్తం మండల కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూడాఇదిఎంతో ప్రమాదకరంగామారింది .భవిష్యత్తులో జరిగే పెద్ద ప్రమాదాలను ని వారించడానికి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండల ప్రజా పరిషత్ కార్యాల యానికి తక్షణ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ఉ న్నతాధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపడతారా లేదా వేచిచూడాలి మరి.

## కాంగ్రెస్ బిఎల్ఏ జానీ ని పరామర్శించిన సర్పంచ్ కుంజా వినోద్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 31/ అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో 18వ బూత్ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ షేక్ జానీ అనారోగ్యంతో బాధపడుతుండగా, సర్పంచ్ వినోద్, మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్ ఆయనను పరామర్శించారు. మెరుగైన వైద్యం అవసరమైతే తమను సంప్రదించాలని సూచించి, ఆయనకు బిఎల్ఏ ఐడెంటిటీ కార్డు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం, బిఎల్ఏ రామాచారి, నాయకులు కూరం, పూనెం వెంకట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తీజ్ పండుగ వేడుకల్లో బంజారా మహిళలతో

# సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేసిన ఐలన్న



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 31 / : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బోయినిపల్లి తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే "బీర్ల అయిలయ్య" సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆయన తండా వాసులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సుఖశాంతి, మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు,రహదారులు,విద్యుత్,ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# కక్షతో గంజాయి కేసు.. కానిస్టేబుల్ కుట్ర బట్టబయలు



- అమాయకుడిని ఇరికించేందుకు గంజాయి ప్లాన్
- కానిస్టేబుల్ పై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఏసిపి విజయ్ కుమార్

చిగురుమామిడి/జూలై 31, అక్షరం న్యూస్,

వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు గంజాయి కేసులో అమాయకుడిని ఇరికించే కుట్రను పోలీసులు ఛేదించారు. ఈ వ్యవహారంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ టీంకు చెందిన కానిస్టేబుల్ మెడబోయిన నాగరాజుపై కొత్తపల్లి పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసిపి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపూర్‌లోని సాయిరాం నగర్‌లో నివాసముంటున్న నాగరాజు ఇంటిపై శుక్రవారం దాడులు నిర్వహించగా 370.96 గ్రాముల గంజాయి స్వాధీనం అయింది. విచారణలో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తోదేటి శ్రీనివాస్‌తో కలిసి నాగరాజు కుట్ర పన్నినట్లు వెల్లడైంది. కొండాపూర్‌కు చెందిన మట్ట శ్రీనివాస్ రెడ్డితో భూ వివాదం ఉండటంతో అతడిని ఎన్‌డీపీఎస్ కేసులో ఇరికించి జైలుకు పంపాలనే ఉద్దేశంతో తోడేటి శ్రీనివాస్, సదానందం, అశోక్, ఆకాష్‌లతో కలిసి వరంగల్ నుంచి గంజాయి తెప్పించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో సుమారు కిలో గంజాయిని రహస్యంగా ఉంచి, చిగురుమామిడి పోలీసులకు సమాచారం ఇచ్చి అతనిపై కేసు నమోదు అయ్యేలా చేసినట్లు విచారణలో తేలిందన్నారు. తెప్పించిన గంజాయిలో మిగిలిన 370.96 గ్రాములను నాగరాజు తన ఇంట్లో దాచిపెట్టినట్లు విచారణలో బయటపడింది. అందిన సమాచారంతో కొత్తపల్లి పోలీసులు దాడులు నిర్వహించి గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుపై



కొత్తపల్లి ఎ ో లీ స్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 469/2026 కింద ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సెక్షన్ 8(సి) చదవబడిన సెక్షన్ 20(బి)(ఇఇ)(ఏ) ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కుట్రలో పాల్గొన్న మిగతా నిందితుల పాత్రపై కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి నివాళులర్పించిన.. కేజీ సిరీపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు గ్రామస్తులు సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. పల్మనరీ ఎంబోలిజంతో గుండె ఆగిపోవడం, నాడీ వ్యవస్థ స్పందించకపోవడం వంటి కారణాలతో మరణించటం ఎంతో బాధాకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు చేస్తున్న.. పెద్ది మృతిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తీరని శోకంలో గురయ్యారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, తెలంగాణ రాజకీయ వర్గాలు విషాదంలో మునిగిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవి, కామినేని శ్రీనివాసరావు, పరుచూరి రామారావు, అయినాల కనకరత్నం, బొడ్డు రామకృష్ణ, గుంటుపల్లి ముఖేష్, తాటి వెంకటేశ్వర్లు, లతీఫ్, నారపోగు లక్ష్మణరావు, నారు పోవు కృష్ణార్జునరావు, సత్యనారాయణ గ్రామస్తులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇవ్వండి ఫారెస్ట్ ట్రెంచ్ వద్దు

- మూకమామిడి గ్రామస్తుల ఆందోళన.
- ఇళ్ల స్థలాల కోసం నరికిన భూమిలో ఫారెస్ట్ వారు ట్రెంచ్ తవ్వడాన్ని అడ్డుకున్న గ్రామస్తులు, ప్రజా సంఘ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి /జులై 31 /

అక్షరం న్యూస్ -::మూకమామిడి పంచాయతీ ప్రజలు ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు కోసం గ్రామస్తులు మూకమామిడి పంచాయతీ సాయిరాంపురం శివారు శివాలయం గుడి దగ్గర నరికిన భూమిలో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ తవ్వడాన్ని గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. ఈ క్రమంలో గ్రామస్తులు కొంత భూమిని శుభ్రం చేసి స్థలాల కోసం సిద్ధం చేశారు. కానీ గురువారం కార్పొరేషన్ శాఖ అధికారులు సిబ్బంది వచ్చి ఆ భూమిలో ట్రెంచ్ తవ్వుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఇళ్లు లేని పేదలకు స్థలాలు ఇవ్వకుండా ట్రెంచ్ తవ్వడం సరికాదు అని ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. అప్పటి వరకు ఫారెస్ట్ వారు ఇక్కడ పనులు ఆపాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు ప్రజా సంఘ గిరిజన నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు మద్దతు తెలిపారు. పేదల హక్కుల కోసం పోరాడతామని హామీ ఇచ్చారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో మెరుగ్గా ఆయుష్ వైద్య సేవలు..

- **లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ప్రశ్నకు వివరాలు వెల్లడించిన కేంద్రం..**



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ / జూలై 31 (అక్షరం న్యూస్)

న్యూ ?ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు విస్తృతంగా అందుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. శుక్రవారం లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో జాతీయ ఆయుష్ మిషన్ (ఎన్ ఏఎం) కింద మంజూరైన అన్ని కేంద్రాలు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నాయన్నారు.తెలంగాణలో ఆయుష్ కేంద్రాల స్థితిగతులుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఆయుష్ మిషన్ కింద మొత్తం 421 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం) కేంద్రాలు మంజూరు కాగా.. పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నాయన్నారు.తెలంగాణలోని ఆయుష్ కేంద్రాల్లో వైద్య సేవలు పొందిన రోగుల సంఖ్యకేంద్రం విడుదల చేసిన అధికారిక నివేదిక ప్రకారం ?2021లో 38,33,738 మంది రోగులు చికిత్స పొందారని తెలిపారు. ?2022లో 23,58,802మంది, ?2023లో29,13,265 మంది, 2024లో 20,61,093 మంది, ?2025లో18,58,894మంది ఐదేళ్లలో మొత్తం 1,30,25,792 మంది తెలంగాణ ప్రజలు ఈ ఆయుష్ వైద్య కేంద్రాల ద్వారా సేవలు పొందారని చెప్పారు. ?గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు..అల్లోపతితో పాటు ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి (ఆయుష్) వైద్య విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

## సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని విద్యార్థిని మృతి

- **ముల్కనూర్‌లో విషాదం.**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 31/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎలిగేటి అక్షర (17) తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి ఎలిగేటి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ వెల్లడించారు. అక్షర గ్రామంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు.


## ఆపదలో అండగా మూకమామిడి యువత.. దగ్ధమైన ఇల్లు కుటుంబానికి భరోసా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 31 / అక్షరం న్యూస్-:

ములకలపల్లి మూకమామిడి పంచాయతీ గుట్టగూడెంలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఊకె రాజులు-రమణ దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన ఆ నిరుపేద కుటుంబానికి గ్రామ యువకులు, పెద్దలు అండగా నిలిచారు. సషయం తెలుసుకున్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి వెంటనే స్పందించి, గ్రామస్తులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి బియ్యం, నిత్యవసరాలు, వంటసామాగ్రి, బట్టలు మరియు నగదు సాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి కూడా తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న యువకులు, గ్రామస్తుల మానవతా దృక్పథాన్ని స్థానికులు అభినందించారు.

## రోడ్డుపై బైక్‌ల పార్కింగ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 31:

మండల కేంద్రం ఉన్న ఆటోమొబైల్ షాపుల ముందు సర్వీస్ రోడ్డుపై బైక్‌లను అడ్డదిడ్డంగా, రోడ్డుకు మధ్యలో పార్కింగ్ చేస్తుండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ సర్వీస్ రోడ్డుపై బైక్‌లను నిలపడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

?ఈ అడ్డగోలు పార్కింగ్ కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్ అవ్వడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,స్థానిక గ్రామపంచాయతీ స్పందించి, రోడ్డుపై బైక్‌లను అడ్డంగా నిలిపేలా ప్రోత్సహిస్తున్న షాపు యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

?అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత ఆటోమొబైల్ షాపుల నిర్వాహకులకు సూచనలు జారీ చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలి...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం..
- బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో
- బూత్ స్థాయి అధికారులకు సహకరించాలి..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు.గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-



6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల



డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి.హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వెలుగుమట్లను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం...

- హౌజింగ్ పిడి శ్రీనివాస్
- 301 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగింపు..
- రూ.10 కోట్లతో అన్ని మౌళిక వసతుల కల్పన..
- డిసెంబర్ 9 నాటికి కాలనీ ప్రారంభమే లక్ష్యం..



ఖమ్మం జిల్లా/ఖమ్మం టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్) ఖమ్మం నగరంలోని వెలుగుమట్లను అన్ని వసతులతో కూడిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెలుగుమట్లలో అర్హులైన 301 మంది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలను మంజూరు చేయడంతో పాటు, 301 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. వెలుగుమట్ల లో గుడిసెలు వేసుకొని ఉన్న వారిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్వంత స్థలాలు కలిగిన 101 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు, ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో గుడిసెలు వేసుకొని ఉన్నామని 8 వేల మంది దరఖాస్తులు చేసుకోగా, అట్టి దరఖాస్తుల సమగ్ర విచారణ చేపట్టి, అర్హులకు ఇండ్లు మంజూరుకు చర్యలు తీసుకోనున్నట్లు హౌజింగ్ పిడి అన్నారు. ఇళ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) ద్వారా 124 మంది లబ్ధిదారులకు రూ.1 లక్ష చొప్పున రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకునే అవకాశం కలుగుతోందన్నారు.వెలుగుమట్ల కాలనీని ఆదర్శ కాలనిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.10 కోట్ల వ్యయంతో మౌళిక సదుపాయాల పనులు చేపట్టిందన్నారు. కాలనీలో అంతర్గత సీసీ రహదారులు, విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ, పార్కు, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, అంగన్‌వాడీ కేంద్రం, వీధి దీపాలు, ప్రాథమిక పాఠశాల, తదితర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇళ్ల నిర్మాణ పనులు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని, అన్ని పనులను పూర్తి చేసి 2026 డిసెంబర్ 9న వెలుగుమట్ల ఆదర్శ కాలనీని ప్రారంభించడమే ప్రభుత్వ లక్ష్యమని హౌజింగ్ పిడి శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.



## భూ రీ-సర్వేకు రైతులు పూర్తి సహకారం అందించాలి

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీధర్..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై 31/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో శుక్రవారం భూముల రీ-సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీధర్ పాల్గొని రైతులకు రీ-సర్వే ప్రక్రియ దాని ప్రయోజనాలు పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు.భూముల రీ-సర్వే ద్వారా భూ రికార్డులు పారదర్శకంగా ఖచ్చితంగా నమోదు అవుతాయని ఆయన తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకుని రీ-సర్వే ప్రక్రియలో అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలకు ఆయన సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. రీ-సర్వేపై ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అధికారుల సూచనలు పాటించాలని సమస్యలు ఎదురైతే వెంటనే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 31( అక్షరం న్యూస్)

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన వారు..సయ్యద్ అమీర్ అలీ, ఎస్సై వి.హనుమంతరావు, ఏఎస్ఐజి. చిన్నప్ప, ఏఎస్ఐ టి.ప్రసాదరావు, ఎఎస్ఐ ఎన్. జయబాబు, ఏఎస్ఐ కె. దాతురామ్, హెచ్‌సి జె. జానయ్య, హెచ్‌సి యండి. అబ్దుల్ ఘనీ పాషా, హెచ్‌సి పి. శ్రీనివాస్ రావు (హోంగార్డ్)కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, ఖమ్మం జిల్లా హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సిసి 21 జు. వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి. రమేష్ పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన జిల్లా ఇన్‌చార్జ్‌లు, సహ ఇన్‌చార్జ్‌ల నియామకం..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)
అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా యువజన ఇన్‌చార్జ్‌లు, సహ ఇన్‌చార్జ్‌లను నియమించారు. రాష్ట్ర యువజన అధ్యక్షుడు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ ప్రతిపాదనకు రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆమోదం తెలుపుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాల ద్వారా జిల్లా కార్యవర్గాల విస్తరణ, యువతను సంఘటితం చేయడం, యాదవ సమాజ హక్కుల పరిరక్షణకు ఉద్యమాలను బలోపేతం చేయడం, సంస్థ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం--భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు బొనగిరి ధనరాజ్ యాదవ్‌ను ఇన్‌చార్జ్‌గా, అవుల సురేష్ యాదవ్‌ను సహ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, 2027 జనాభా గణనలో ప్రతి యాదవ కుటుంబం కులం కాలమ్‌లో తప్పనిసరిగా "యాదవ (గొల్ల)" అని నమోదు చేసేలా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్లు, కరపత్రాలు, సోషల్ మీడియా ప్రచారం, బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి కుటుంబానికి ఈ సందేశం చేరేలా యువజన నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం సామాజిక న్యాయ సాధనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

- రెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమలరావు,
- ఉపసర్పంచ్ జగన్మోహన్‌రావు



ఖమ్మం జిల్లా/ తల్లాడ జూలై 31 (అక్షరం న్యూస్)
ప్రజలు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ మోదుగు తిరుమలరావు ఉప సర్పంచ్ జగన్మోహన్‌రావు అన్నారు. శనివారం తల్లాడ మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో మూడో వార్డులో వర్షం కురవడంతో నీరు బయటకు పోయేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో ఈ విషయాన్ని సర్పంచి ఉపసర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ ఉప సర్పంచ్ లు జెసిపి సాయంతో సైడ్ కాలువలు ఓకీకేత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోదుగు తిరుమలరావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామంలోని అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైరాలోని సాయిబాబా మందిరము నందు భక్తి పాటలు ఆడియో రిలీజ్ ..

- ఆవిష్కరించిన కౌన్సిలర్ మాది నేని సునీత



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)
వైరా లోని సాయి నగర్ లో వున్న స్థానిక సాయిబాబా మందిరం చెరుకుపల్లి భక్తి గీతాల రాగ సాగరంభక్తి పాటలను 12 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కౌన్సిలర్ మాదినేని సునీతఆవిష్కరణ చేశారు గత 15 సంవత్సరాలుగా వివిధ రకాల
భక్తి పాటలు భక్తి గీతాలు రసరింపజేసి భక్తులను ఆకట్టుకున్న చెరుకుమల్లి వెంకటేశ్వర్లరావు భక్తి గీతాలు ఆడియో మొదటి గీతాన్ని ఆవిష్కరించటం సంతోషి దయాకమని ఆమె తెలిపారు. సాయిబాబా మంది రం లో ప్రతి ముఖ్య మైన మసాలలో ఆయన భక్తి పాటల తో రసరంజకంగా భక్తులను పరవ వింప చేశారుఅని అన్నారు మొదటి పాట ను యూ ట్యూబ్ లో ఉంచారని భక్తులు ఛానల్ ను ఫాలో అయి వారికి ఇంకా మరిన్ని భక్తి పాటలు పాడే అందురు సహకరించి ప్రోత్సాహం అందివాలనిసూచించారు.ఆడియో విడుదల చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లొ నూకల అన్నపూర్ణ.చెరుకుమల్లినిర్మలగాయకుడు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు డాన్స్ మాస్టర్ పి. వి. నటరాజన్ మరియు డాన్స్ మాస్టర్ . మహేష్ కుమార్ ,హేమ ప్రసాద్ మరియు భక్తి బృందం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..





- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి..
- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి పిలుపు..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)
హైదరాబాద్ :- రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్లతో మంత్రిగారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ,ప్రజలు ముఖ్యం ప్రజా ప్రయోజనాలే ప్రధానంగా పేదోడి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తన డివిజన్‌లో నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి వారి విశ్వాసాన్ని చూరగొనాలని, ప్రజా ప్రయోజనాలే ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. స్థానికంగా పరిష్కరించలేని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరఫున తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో రూ.100 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అనంతరం రెండో విడతలో మరో రూ.100 కోట్లు కేటాయించి మిగిలిన మౌలిక వసతుల పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థలాలను గ ు ర్తి ం చా ల ని సూచించారు. స్థలాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అత్యాధునిక వసతులతో స్మశాన వాటికలను నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో ఆధునిక బస్సు షెల్టర్లను కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములను గుర్తించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకుఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పారదర్శక పాలనకు ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



# పశువుల షెడ్ల బిల్లులు చెల్లించేది ఎప్పుడు...?





- ఇంకుడు గుంతలు తీయలేం.... బోర్లకు సబ్సిడీ కల్పించండి
- సాగునీటి విడుదలపై స్పష్టత ఇవ్వాలి
- విప్పలమడక గ్రామ సభలో తీర్మానం

ఖమ్మం జిల్లా/వైరా టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల షెడ్లకు బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించకుండా పొలాల్లో ఇంకుడు గుంతలు తవ్వాలని అధికారులు సూచించడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో శుక్రవారం ఎల్ నినో ప్రభావం పై గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల షెడ్లు నిర్మించిన లబ్ధిదారులు తమ బిల్లులు ఇంకెన్నేళ్లకు మంజూరు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పశువుల షెడ్లకు బిల్లులు మంజూరు చేసినప్పటికీ వైరా మండలంలో లబ్ధిదారులకు ఎందుకు బిల్లులు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే బిల్లులు చెల్లించకుంటే శాంతియుత నిరసన చేపడతామని హెచ్చరించారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యను మండల అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ యశ్వంత్ మాట్లాడుతూ పొలాల్లో ఇంకుడు గుంతలు తీయించాలని కోరారు. అయితే రైతులు వీబీజీ రాంజీ పథకం కింద పొలాల్లో ఇంకుడు గుంతలు తీయలేమని స్పష్టం చేశారు. కుంట స్థలంలో ఇంకుడు గుంతలు తీస్తే ఆ కుంటలోని నీరు పంటలకు సరిపోదని పేర్కొన్నారు. అందువలన వీబీజీ రాంజీ పథకం కింద ఇంకుడు గుంతల కోసం మంజూరు చేసే రూ.1.25 లక్షల నగదులో 70% నగదు రైతులు పొలాల్లో బోర్లు నిర్మించేందుకు ఇవ్వాలని కోరారు. బోర్లు నిర్మిస్తే పంటలకు ఎప్పుడు సాగునీరు అందుబాటులో ఉంటుందని చెప్పారు. అదేవిధంగా వైరా రిజర్వాయర్ నుంచి ఆయకట్టులో పంటల సాగుకు నీటి విడుదల విషయమై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడా హేమిమాచక్రపాణి మాట్లాడుతూ గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిషేధమని, నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘిస్తే పంచాయతీ ఆధ్వర్యంలో జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఫుల్ వీల్స్ ట్రాక్టర్లను గ్రామంలోని రోడ్లపై తిప్పవద్దని సూచించారు. గడచిన గ్రామసభ నుంచి ఇప్పటివరకు గ్రామంలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ద్వారా సుమారు రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయని స్పష్టం చేశారు. పది రోజుల్లోపు విద్యుత్ శాఖ మంజూరు చేసిన రూ.6.50 లక్షల నగదుతో నూతన మిడిల్ పోల్స్ ఏర్పాటు చేస్తారని వివరించారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం విప్పలమడక గ్రామంలో సర్ కార్యక్రమంలో భాగంగా 100% ఓట్లను ఆన్లైన్ చేసిన బిఎల్వోలు బూర్ల శైలజ, తెళ్ళూరి కృష్ణవేణి లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్ల లూర్దమ్మ, మాజీ సర్పంచులు తుమ్మల జాను పాపయ్య, కొల్లికొండ వీరభద్రం మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, సోమలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వీరవనేని చెన్నకేశవరావు, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, జిపిఓ మహబూబి, వార్డు సభ్యులు పొరుపల్లి నిఖిత, సత్తెనపల్లి మాధవి, కాశీమాల సామేలు, తెల్లూరి వెంకటయ్య, బూర్ల నందిని తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 31( అక్షరం న్యూస్)
తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విశిష్ట పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా, పార్టీ నాయకుడిగా ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం బీఆర్ఎస్ శ్రేణులకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన మరణం పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## 13వ వార్డులో బురద మయంగా మారిన రోడ్డును స్వయంగా మరమ్మతులు చేయించిన 13వ కౌన్సిలర్ ముళ్ళపాటి.విజయ సీతారాములు



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో వర్షాలకు రోడ్డు పూర్తిగా బురదమయంగా మారడంతో స్థానికుల ఇబ్బందులు పడుతూ ఈ విషయాన్ని కౌన్సిలర్ దృష్టికి తీసుకుని రాగా దీనిపై వెంటనే స్పందించి మున్సిపల్ కౌన్సిలర్ విజయ సీతారాములు స్వయంగా రోడ్డు వద్దకు చేరుకుని సొంతంగా ట్రాక్టర్ మాట్లాడి మట్టి తోలించి మరమ్మతు పనులను మున్సిపాలిటీ కమిషనర్ రామ్ చంద్రరావు సహకారంతో చేయించారు.వెంటనే స్పందించిన వార్డ్ కౌన్సిలర్ కి మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రపంచకప్‌కు భువనేశ్వర్‌ను తీసుకోవాలి


**టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**




2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా మాజీ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ తన ప్రతిపాదిత భారత జట్టును ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ టోర్నీకి రిషభ్ పంత్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ఆటగాళ్లు అవసరం లేదని చెప్పిన అశ్విన్.. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. అయితే 2022 జనవరిలో భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరి వన్డే మ్యాచ్ ఆడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో భువనేశ్వర్ కుమార్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 28 వికెట్లతో సత్తా చాటి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. తాజ్జగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2027 జట్టు గురించి మాట్లాడిన అశ్విన్.. సౌతాఫ్రికా కండిషన్స్‌కు భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుందని అభిప్రాయపడ్డాడు.వెంటనే భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకొని మెగా టోర్నీకి సిద్ధం చేయాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అశ్విన్ కోరాడు. దేశవాళీ క్రికెట్ టోర్నీలు ఆడి భువనేశ్వర్ కుమార్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అతనికి సలహా ఇచ్చాడు. 'సౌతాఫ్రికా కండిషన్స్‌లో భువనేశ్వర్ కుమార్ వంటి బౌలర్ టీమిండియాకు అవసరం. అతని అనుభవం జట్టుకు కలిసొస్తుంది. అతను వెంటనే ఫస్ట్ క్లాస్ క్రికెట్, విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నీలు ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్ ఆడేందుకు సిద్ధం కావాలి.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అశ్విన్ ఎంపిక చేసిన జట్టులో రిషభ్ పంత్, సంజూ శాంసన్, మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం కల్పించలేదు. అదే విధంగా కుర్రాళ్లైన వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, శివమ్ దూబే, రవిబిష్ణోయ్‌లను తీసుకోలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్‌లకు మాత్రం అవకాశం దక్కవచ్చని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను తప్పకుండా వన్డే ప్రపంచకప్ ఆడాల్సిందేనని అశ్విన్ తెలిపాడు. ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసిన అశ్విన్.. రెండో కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంచుకున్నాడు.

## శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా

- ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన బుమ్రా
- ఆగస్టు 15న టెస్టు సిరీస్ ప్రారంభం




భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకున్నాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడు.భారత్, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఆగస్టు 23న జరగనుంది. అంతకుముందు జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.శ్రీలంక పర్యటనకు భారత టెస్ట్ జట్టులో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేశారు. కానీ ఇప్పుడు వైద్య బృందం అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో జరిగిన తప్పనిసరి ఫిట్‌నెస్ పరీక్షలో జస్ప్రీత్ బుమ్రా విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తగిలిన గాయం నుంచి జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నాడు. అందువల్ల జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లోనూ భారత పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించనున్నాడు. ఈ గాయం కారణంగా లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు బుమ్రా దూరమయ్యాడు.భారత జట్టు ఇప్పటికే గాయాల సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో బుమ్రా రీ-ఎంట్రీ ఇచ్చాడు. బుమ్రా రాక బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రచారంలో భారత్ అవకాశాలను పటిష్టం చేస్తుంది.

శ్రీలంక పర్యటనకు భారత జట్టు:
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, సాయి సుదర్శన్ (ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి), ధృవ్ జురేల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, సరాంశ్ జైన్.

# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

- మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం
- భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం




గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతాత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు-18, యు-20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయ స్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.

# 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

**జింబాబ్వే,, నమీబియా పాటు సంయుక్తంగా ఆతిథ్యం**



వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికారికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది.ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ప్రతీ గ్రూప్‌లో 6 జట్లు ఉంటాయి. తమ గ్రూప్‌లో ఇతర జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. ఇలా లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతీ గ్రూప్ నుంచి టాప్ -3 టీమ్స్.. అలాగే రెండు గ్రూప్‌ల్లో కలిపి మెరుగైన ప్రదర్శన కనబర్చి మరో జట్టు సూపర్-7 దశకు అర్హత సాధిస్తోంది. సూపర్ 7లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సూపర్-7 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన టాప్-4 టీమ్స్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన టీమ్‌తో తొలి సెమీఫైనల్ ఆడుతోంది. రెండో స్థానంలో నిలిచిన జట్టు మూడో స్థానంలో నిలిచిన టీమ్‌తో రెండో సెమీఫైనల్ ఆడుతోంది. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ జరుగుతోంది.



**స్టేడియాల పూర్తి వివరాలు..**

**సౌతాఫ్రికా**

1. వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్
2. సెంచూరియన్, ష్వాన్
3. న్యూలాండ్స్ క్రికెట్ గ్రౌండ్, కేప్ టౌన్
4. కింగ్స్‌మీడ్ క్రికెట్ గ్రౌండ్, డర్బన్
5. సెయింట్ జార్జ్ పార్క్, కిబెరా
6. మాంగాంగ్ ఓవల్, బ్లూమ్‌ఫోంటైన్
7. బోలాండ్ పార్క్, పార్ల్
8. బఫ్ఫలో పార్క్

**జింబాబ్వే**

9. హరారే స్పోర్ట్స్ క్లబ్, హరారే
10. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్, బులవాయో 11. ఫాల్ మోషి-ఓవా-దున్యా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, విక్టోరియా ఫాల్స్

**నమీబియా**

12. నమీబియా క్రికెట్ స్టేడియం, విండ్‌హోక్

# హైదరాబాద్‌లో మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణకు వైరా ప్రతినిధుల హాజరు..

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 31 (అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్

నిమ్మతోట శ్రావణి, 16వ వార్డు కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య, 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి, 18వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి,

వైరా మున్సిపాలిటీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బండారు వెంకట్రావు పాల్గొన్నారు.

శిక్షణలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల విధులు, బాధ్యతలు, తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం--2019, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాల అమలు, మున్సిపాలిటీలకు అందే నిధుల వినియోగం, పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి, జాయింట్ డైరెక్టర్లు మమత,



సంధ్య తదితర అధికారులు పాల్గొని శిక్షణ అందించారు. కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పట్టణ పాలనలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు పొందారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609